## బాధితులకు సత్వరమే న్యాయం అందించండి

ప్రజావాణి బిజెపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలి

రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com






ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 27 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 14


విధి విధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

ఆరు గ్యారంటీల అమలు కోసమే ఇందిరమ్మ కమిటీలు

గ్రామాల్లో వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఒకటి చొప్పున ఏర్పాటు

ఒక్కో కమిటిలో ఐదుగురు సభ్యులు



# దసరాకు.. ఇందిరమ్మ కమిటీలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 26: దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ , జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధి విధానాలు రూపొందిచాలని సీఎం సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత కరెంట్ , రూ. 500లకే సిలండర్లు తదితర సంక్షేమ పథకాలు ప్రారంభించింది. మరి కొన్ని పథకాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. దీంతో ఆ బాధ్యతలను ఇందిరమ్మ కమిటీలకు అప్పగించాలని ప్రభుత్వం మిగతా 2లో..

---

## అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి మూడు నెలల పొడిగింపు

2 లో



8 లో

తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

## చాకలి ఐలమ్మ

నివాళులు అర్పించిన మేయర్, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు



## ఎన్నికలు రావు-వచ్చిన నేనే

బీఆర్ఎస్‌సోళ్లకు సిగ్గు లేదు

సాగులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్

పార్టీ ఫిరాయింపులు బీఆర్ఎస్ చేసినవే

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో



## తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

### విశ్వ విద్యాలయం పేరును మార్చ వద్దు

### పరకాల మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు మెమోరాండం



పరకాల, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ విశ్వ విద్యాల యానికి పొట్టి శ్రీరాములు పేరును యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం పరకాల మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన రహదారి గుండా తహశీల్దార్ కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ ఎంవి భాస్కర్ కు మెమో రాండం అందచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కోశాధికారి శ్రీరాం రవీందర్, పరకాల మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూర్య దేవర సదానందం, తోట రవీందర్ లు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యముగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానీ యులు అమర జీవి పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించ దగ్గ నాయకుడు, భాషా ప్రయక్త రాష్ట్రాల ఏర్పాటు కు అద్యుడు అన్నారు. ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వ విద్యాల యానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కు వారి పేరు పెట్టుకొని భావి తరాలకు వారి త్యాగాన్ని తెలియ చేస్తూ వారికి సముచిత రీతిలో గౌరవించుకుం టున్నామని తెలిపారు. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములుపేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరుపెట్టాలని పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్య వైశ్యులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీ యమని అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. కాని ప్రతాప్ రెడ్డి ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదని వారు తెలిపారు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్ధం ఏదైని కొత్త ప్రాజెక్ట్ కు పేరు పెట్టి సుముచిత రీతిలో గౌరవించాలని, అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియ చేస్తే విధంగా తెలుగు విశ్వ విద్యాలయానికి వారి పేరును యాధా తథంగా ఉంచాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరకాల మండల ఆర్య వైశ్య సంఘం మహా సభ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## దసరాకు... ఇందిరమ్మ కమిటీలు

మొదటి పేజీ తరువాయి..

భావిస్తుంది. అదికాకుండా ఆరు గ్యారంటీల అమలు కోసం ఇంది రమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోనే వెల్లడించింది. ఈ నేపథ్యంలో 10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడిన వారికి కమిటీలో సముచిత స్థానాలు కల్పించాలనే డిమాండ్ కూడా పార్టీ నేతలు నుండి వ్యక్తం అవుతుంది. ఈ మేరకు ఇప్పుడు కమిటీలఏర్పాటు కు సంబంధించి ఆదేశాలు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులకు ప్రత్యేకమైన బాధ్యతలు అప్పగించడంతో పాటు వారికి గౌరవ వేతనం ఇస్తే బాగుంటుందని ఆ దిశగా ఆలోచనలు చేయాలని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.ఇందిరమ్మ కమిటీలుగ్రామాల్లో, వార్డులో,మండల, పట్టణ, నియో జకవర్గ, జిల్లా స్థాయిలో వేయడం వల్ల గ్రామాల్లో పార్టీకి బలమైన పట్టు ఉండడమే కాకుం డా స్థానిక ఎన్నికలలో ఎదురు ఉండదని పార్టీ నేతలు వ్యాఖ్యాని స్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఇన్చార్జ్ మంత్రి ఆమోదంతో కమిటీలు ఏర్పాటు చేయ నున్నట్లు సమాచారం.

### ఆరు గ్యారంటీల అమలు కోసమే కమిటీలు

ఆరు గ్యారంటీలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించే బాధ్యత ప్రభుత్వం కమిటీలకు అప్పగించనుంది. ఆరు గ్యారంటీలతో పాటు మరి కొన్ని పథకాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది.ఈ నేప థ్యంలో పథకాలన్ని అర్హులందరికి అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉంది. దీంతో ఆ బాధ్యతలను ఇందిరమ్మ కమి టీలకు అప్పగిం చాలని ప్రభుత్వం భావించింది.ఆరు గ్యారంటీల అమలు కోసం ఇంది రమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫె స్టోలోనే వెల్లడించింది. ఈ మేరకు సీఎం రేవంత్రెడ్డి ఇప్పుడు కమిటీల ఏర్పాటుకు సంబంధించి ఆదేశాలు ఇచ్చారు. ప్రతి గ్రామంలో, వార్డు, మం డల, పట్టణ నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఒకటి చొప్పున ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కమిటిలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఐదుగురు సభ్యులు ఉండనున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే , జల్లా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదంతో కమిటీలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఆరు గ్యారంటీల్లో భా గమైన ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రూ. 500 ల కే సిలిండర్, గృహజ్యోతి , చేయూత , యువ వికాసం తదితర పథకాలు అర్హులైన పేదలకు అందించేలా చూసే బాధ్యత కమిటీలకు ప్రభుత్వం అప్పగించనుంది.ఏ పథకానికైనా ఇందిరమ్మ కమిటీల ద్వారానే అర్హుల ఎంపిక జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు.

# ఎన్నికలు రావు-వచ్చిన నేనే

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్26,మేజర్ న్యూస్(సూర్య): నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎజెండా తయారు చేసుకుని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడారు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో బ్రహ్మాండమైన మెజారిటీ అందించారాని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధి, పరిపాలన సజావుగా ఉంటుందనే నమ్మకంతో ఎవరెన్ని విమర్శలు చేసినా, పరోక్షంగా ఓడించాలని చూసినా ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించారని నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించినట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతీ రీప్రజంటేషన్ పై సీఎం సానుకూలంగా స్పందించారాని వివరించారు. గత 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయ అవినీతి, అక్రమాలు రాజకీయం అంటే పదవులు, పథకాలు అమ్ముకోవడం అనే విధంగా చేశారని, కాని ఇప్పుడు రాజకీయం అంటే సంక్షేమం, ప్రజా సేవ, నీతి నిజాయితీ అనే కొత్త నిర్వచనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజాయితీగా పని చేస్తూ రూపాయి ఆశించకుండా అవకాశాలు కల్పిస్తానని కష్టపడి పని చేసే వారికే పదవులు వస్తాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి రావాలంటే 100పడకల అస్పత్రి నిర్మించాలని దానికి నిధులు, ఆర్టీసీ ల్యాండ్ అలాట్ మెంట్ చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారాని పేర్కొన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అయింది కాని కార్యాలయాలు లేవని చెప్పగానే సీఎం సానుకూలంగా స్పందించారాని అలాగే ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటులో ఘనపూర్ నియోజకవర్గానికి అవకాశం కల్పిస్తానని చెప్పారని వెల్లడించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయినా ఘనపూర్ ను మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని చెప్పడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నీటి పారుదల శాఖకు సంబంధించి తెలిపిన పనులన్నింటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలో 100కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు, మరో 100కోట్లు పంచాయతీ రాజ్ రోడ్లకు కేటాయించాలని కోరినట్లు వివరించారు. చిల్పూర్, వేలేరు మండలాల్లో మండల కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తానని సీఎం చెప్పినట్లు తెలిపారు. వీటన్నింటికి త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నా యని, నవంబర్ నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారాని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతు న్నారని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలో విలీనం చేసుకున్నప్పుడు ప్రజా స్వామ్యం గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. కోర్టుల పైన గౌరవం ఉందని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఉప ఎన్నికలు రావని ఒక వేళ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగానే ఉందని తెలిపారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చాలా చూశానని అన్నారు. స్థాయిలేని మనుషుల గురించి తాను మాట్లాడా నని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, పురుమాని రజాక్ యాదవ్,చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,కట్ట మనోజ్ రెడ్డి, తెల్లాకుల రామకృష్ణ, అన్నెబొయిన బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

### అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి

## మూడు నెలల పొడిగింపు

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఈ నెలాఖరులోగా ముగుస్తున్న క్రమంలో అక్రిడేషన్ల కాల వ్యవధిని అక్టోబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ నెలాఖరు వరకు 3 నెలల పాటు పొడిగిస్తూ గురువారం సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. డిసెంబర్ 2024 నెలాఖరు వరకు పొడిగించిన అక్రిడిటేషన్ కార్డుల రెన్యూవల్ స్లిప్పులు ఈ 28వ తేదీ నుండి జర్నలిస్టులకు డిపిఆర్వో కార్యాలయం నుండి జారీ చేస్తామని డిపిఆర్ఓ తెలిపారు. జర్నలిస్టులు తమ కార్డులను అప్ డేట్ చేసుకోవాలని డి పి ఆర్ ఓ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

### ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని బంగారం వ్యాపారి మృతి



పరకాల రూరల్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ రోడ్ అన్నపూర్ణ జ్యువెలర్స్ యజమాని కడర్ల రామాచారి వయస్సు 52 బుధవారం రాత్రి ఉరి వేసుకొని మృతి చెందడం జరిగింది. మృతుడికి ఇద్దరు కుమారులు వివాహం కావడం జరిగింది మరియు భార్య కలదు మృతుడి భార్య అన్నపూర్ణ వివరాల ప్రకారం నా భర్త రామాచారి కొద్ది రోజులుగా నగల వ్యాపారం సన్నగిలడంతో ఆర్థిక ఇబ్బందులతో మనస్తాహా చెంది బుధవారం రాత్రి బంగారం షాప్ లోనే పడుకోవడం జరిగింది.భర్త ఇంటికి రాలేదు అని రాత్రి 10 గంటల సమయానికి వచ్చి బంగారం షాప్ వద్ద చూసేసరికి నేను షాపులోనే పడుకుంటాను నువ్వు ఇంటికాడ పడుకోమని చెప్ప గా తెల్లవారి గురువారం చూసేసరికి ఇంకా లేవలేదు ఇంటికి రాలేదు అని బంగారం షాపు వద్దకు వెళ్లేసరికి నా భర్త ఉరి వేసుకొని విగత జీవిగా వేలాడుతూ ఉండగా చుట్టుపక్క వారిని వెంటనే పిలవగా అప్పటికే మృతి చెందడం జరిగింది. నా భర్త ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది తప్ప నా భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవు అని భార్య అన్నపూర్ణ పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పడం జరిగింది.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

గీసుగొండ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో శానిటేషన్, వాటర్ సప్లయ్, స్థానిక సమస్యలపై 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఇంట్లో నిలువ వున్న నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు, ఈగలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు.మున్సిపల్ అర్బన్ మలేరియా సిబ్బందితో మురుగు కాలువలలో , నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ , స్ప్రేలు చేపిస్తునట్లు పేర్కొన్నారు.సప్లయ్ లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటర్ లైన్ మెన్లకు తెలిపారు.శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జవాన్ కు ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక బీ.అర్.యస్ పార్టీ నాయకులు ఎండీ.ఆరిఫ్, గాద్దుల. రాజు ,బోనాల రమేష్, నదిమ్, ఎండీ.జమీల్,బుల్లెట్ వెంకన్న, రాజు,మున్సిపల్ వాటర్ మెన్ నవీన్,అర్బన్ మలేరియా సిబ్బంది,మున్సిపల్ జవాన్ రాజేష్ మరియు సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ



గీసుగొండ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో దత్తాత్రేయ మడేలయ్య రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు.కార్యక్రమంలో కుల సంఘం నాయకులు సత్యనారాయణ,మల్లేశం,గిరి, శంకర్, పెద్ద తిరుపతి, అశోక్, తిరుపతి, మహేష్, శివ ,నవదీప్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో ను మర్యాద పూర్వకంగా కలిసిన పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండల నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. వెంకటేశ్వర్ రావును పిఆర్టియుటిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రి నారాయణ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత, పిఆర్టియు నాయకులు టి.మురళీధర్ స్వామి, బి. గీత, జి.హాల్యా నాయక్, పి విజయ్ కుమార్, బి బాలాజీ కుమార్, ఏ వెంకటేశ్వర్లు, కె.నాగరాజు, కౌసల్య, విజయ్, మధు,బాలు నాయక్,శంకర్,కిరణ్, తాతరావు లు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

### ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ

### మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ కొనియాడారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిలుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు





నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్యశాలిగా పేరు గాంచిందన్నారు.భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మన సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మునిసిపల్ ఛైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జీనుగు మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, సి.పి.ఐ.ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అజయ్ సారథి, నిమ్మల శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్, మామిడాల సత్యనారాయణ, చాగంటి కిషన్,రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును యధా విధంగా కొనసాగించాలి

పర్వతగిరి ( సెప్టెంబర్ 26) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల సభ్యులందరూ పొట్టి శ్రీరాములు పేరును మార్చకూడదని తెలియజేస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారంపూర్ణ చందర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములుగా పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీ కోరికను పురస్కరించుకొని పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీల అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు గా ఖండిస్తున్నామన్నారు. పేరు మార్చకూడదని ఉద్దేశంతోనే ఈరోజు పర్వతగిరి మండల కేంద్రంలోని చౌరస్తా నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు .అంతే కాకుండా తాసిల్దార్ వెంకటస్వామికి వినతి పత్రాన్ని అందించామని తెలియజేశారు . పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదు దేశం గర్వించదగ్గ నాయకుడు భాషా పవిత్ర రాష్ట్రాల ఏర్పాటుకు ఆంధ్రుడు స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలు అందుకున్నారు హరిజను ఉద్దరిని తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులు కు దేవాలయాల ప్రవేశానికి నిరాహార దీక్ష చేసి సమాజంలో వారి పట్ల వివక్షతను రూపు మాపణకు తీవ్రంగా కృషి చేసిన వారు కావున ఆ మహానేయుని జ్ఞాపకార్థం విశ్వవిద్యాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకుని బావి తరాలకు వారి



త్యాగాన్ని తెలియజేస్తూ వారికి సముచిత రీతులు గౌరవించుకుంటున్నాము అది అదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి పుల్లూరు బిక్షపతి గ్రామ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్ ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు దారం రాము దుబ్బ రాజేశ్వర్ దొడ్డ రమేష్ దేసు రాము విజయ్ పూర్ణచందర్ ఈగ శ్రీనివాస్ దారం వెంకటేశ్వర్లు దొడ్డ వెంకటేశ్వర్లు పాలారపు బుద్ధ ఉపేందర్ లక్ష్మీనరసింహయ్య చంద శ్రీనివాస్ చంద నరేష్ చీదర సాయి గణేష్ దారం చంద్రశేఖర్ ధర్మిని సంతోష్ వేములపల్లి వేణుగోపాల్ దొడ్డ శ్రీధర్ వేములపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నతనం నుండి చితి వరకు పోరాడిన యోధురాలు చిట్యాల ఐలమ్మ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి

నెల్లికుదురు సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగాగుర్తింపు పొందిన తెలంగాణవీర వనిత చిన్నతనం నుండి స్థితి వరకుఎవరికి తలవంచకుండా పోరాడిన గొప్ప యోధురాలు అనిమహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్లయాదవ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక అతిథి గృహంలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి చిట్యాల ఐలమ్మ129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఐలమ్మ 1919 సంవత్సరంలో జన్మించి1985లోపరమపదించారని అన్నారు. ఆమె చిన్నతనంలో నేబాల్య వివాహం చేసుకొని194044 మధ్యకాలంలోవిస్నూర్లో దేశ్ముఖ్ రజాకార్లఅరాచకాలకు ఎదురు తిరిగిఎర్రజెండా పట్టి ఈ భూమి నాది పండించిన పంట నాదితీసుకెళ్లడానికి దొర ఎవడునా ప్రాణం పోయాకే ఈ పంట మీరు దక్కించుకోండి అనిమాటల్ని తూటాల్లా చేసిదొరల గుండెల్లో బడబాగ్నిగా రగిలినతెలంగాణ రైతాంగవిప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని కొనియా



డారు. రజకులకు 50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ అందివ్వాలని,బీసీ కార్పొరేషన్ నుండి నిధులు కేటాయించాలని,రజకులకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేయాలని గ్రామ రజక సంఘం అధ్యక్షులురత్నపురం యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,రజక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్,బండి రంగయ్య, రత్నపురపు మల్లయ్య,వేదునూరి యాకయ్య,వెంకన్న,బండి యాకయ్య, కందగట్లవెంకటేష్, భద్రయ్య, బూతరాజు శ్రీను,రత్నపురపు లింగాలు ,ఈశ్వర్, శ్రీనివాస్, భీమన్న ,ఉప్పలయ్య, మల్లయ్య, చట్ల యాకయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళ పల్లి మండల విద్యా శాఖ అధికారిని సన్మానించిన బృందం



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్ళ పల్లి విద్యాశాఖ అధికారిగా నియమితులైన లింగాల కుమార్ స్వామికి ఎమ్మార్సీ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చంద్రమౌళి, తోకల వేణు, సదయ్య, సురేందర్, వసంత, రమాదేవి, చెక్క రమేష్, తదితరులు ఉన్నారు...

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం సాదిద్దాం

## చాపర్తి కుమార్ గాడ్గే



గీసుగొండ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే అన్నారు. తెలంగాణ తల్లి వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గీసుగొండ గ్రామ పంచాయితీ ఆవరణలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి చాపర్తి కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ ఆలీ,రజక సంఘం కుల పెద్దమనిషి శ్రీనివాసు,సింగారపు రాజకుమార్, చాపర్తి సుధాకర్, రాజమౌళి,వరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వర్దన్నపేట.సెప్టెంబర్26(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ గారు వారి జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు అని మహిళలందరూ ఈమెను ఆదర్శ తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ స్థాయిల నాయకులకు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంను శుక్రవారం నిర్వహించబడునని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డయల్ యువర్ ఆర్టీసీ డిఎం ప్రోగ్రాం 27.09.2024 నాడు మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00గంటల వరకు డిపో నందు నిర్వహించబడుని. మహబూబాబాద్ పరిసర గ్రామాల ప్రయాణికులు మరియు ప్రజలు ఈ 8500324880 నెంబరుకు కాల్ చేసి సంప్రదించవచ్చన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

**చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి**

**ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు**

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్): భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి ఆడది అబల కాదు సబల అని నిరూపించిన వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.






నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా, నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, బిసి సంఘ నాయకులు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేకుండా అక్రమంగా రేషన్ బియ్యం దందా

**పట్టపగలే గ్రామాల్లో రేషన్ బియ్యం దందా చేస్తున్న వైనం**

**ద్విచక్ర వాహనాలపై రేషన్ బియ్యం రవాణా**

**మండలంలోని పలు గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని**

**సేకరిస్తున్న దందా దారులు... చోద్యం చూస్తున్న అధికారులు**

ఇనుగుర్తి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలో అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న దందా దారులు.భారీ వాహనాలలో రేషన్ బియ్యాన్ని తరలిస్తే పట్టుబడతామేమోనని భయంతో ఏకంగా ద్విచక్ర వాహనాలపైనే పట్టపగలు పైగా జనం చూస్తారనే భయం లేకుండా మండలంలోని పలు గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి ఒకే దగ్గరికి తరలించి పోగు చేస్తున్నారు.పోగు చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా భారీ వాహనాలలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామస్తుల ప్రజలు కోరుకుంటున్నారు.




## నడికూడ మండల విద్యాశాఖ అధికారిగా హనుమంతరావు



పరకాల రూరల్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్: నూతన నడి కూడ మండలం ఏర్పడి ఆరేళ్లు గడిచిన నడికుడ మండలంలో మండల విద్యా శాఖ అధికారిని నియమించడంలో గత ప్రభుత్వం అలసత్వం వహించడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో మండల విద్యాశాఖ అధికారులను నియమించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో నూతన నడికుడ మండలంలో విద్యాశాఖ అధికారిగా హనుమంతరావు నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం వీరు నడికుడ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని తోటి ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఆత్మకూర్ సెప్టెంబర్ 26, (సూర్య న్యూస్): చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో జయం తి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తొలుత సంఘంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు పరికరాల వాసు మాట్లాడుతూ భూమి కొరకు భుక్తి కొరకు పేద ప్రజల విముక్తి కొరకు పాటుపడినటువంటి చాకలి ఐలమ్మ రజక కులంలో పుట్టినందుకు మాకు గర్వకారణం గా ఉంది అనంతరం పిల్లలకు వృద్ధులకు పండ్లు , స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ,పిఏసిఎస్ డైరెక్టర్ బూర రాజేందర్ జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, బరుపట్ల కిరీటి, పెరుమాండ్ల శ్రీనివాస్, చిమ్మని దేవరాజ, పొదిలా సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొనాలి

### విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందాలి

### అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్): స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.అన్నారు. గురువారం ములుగు మండలంలోని మల్లంపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద నిర్వహించిన ఇండోర్ గేమ్స్ చెస్ క్యారమ్స్ పోటీలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు. అంతకుముందు మల్లంపల్లి గ్రామ పంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలం ను, అనంతరం జంగలపల్లిలోని మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఉన్న షెడ్ లను ఉపయోగంలోకి



తీసుకొని రావాలని సూచించారు. రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని,



అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మిచుటకు ఎన్ని షెడ్స్ అవసరం ఉన్నవి ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, మార్కెట్ పశువుల సంత స్థలంలలో మొర్రం వేయించి చదును చేసి, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ రాజి, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ షర్ఫున్నీషా, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు కృషి చేయాలి

### గంజాయి రవాణా పై నిఘా పెంచాలి

### పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్: డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ స్టేషన్లవారీగా నమోదైన కేసులు, దర్యాప్తు జరిగిన విధానం, చార్జీషీట్లు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయన్న అంశాలపై ఎస్పీ, పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు జరగకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని, నేరాలకు పాల్పడేవారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తి




### ఎమ్మెల్యే జిఎస్ఆర్

### చాకలి ఐలమ్మ నేటి తరాలకు ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:వీరనారి చాకలి ఐలమ్మ జీవితం మనందరికి స్ఫూర్తి అని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రస్థానం ఒక శక్తివంతమైన అధ్యాయమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం అహర్నిశలు పోరాడారని, భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో ఆమె దార్శనిక నాయకత్వం అందరినీ ఆదర్శప్రాయంగా నిలిచేలా చేసిందని అన్నారు. చాకలి ఐలమ్మ ధైర్యం, త్యాగం, సంకల్పం ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ త్యాగానికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కోటి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరున నామకరణం చేసినట్లు తెలిపారు. అలాగే ఐలమ్మ మనుమరాలును రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలుగా నియమించినట్లు తెలిపారు. ఐలమ్మ ఆశయాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కృషి



చేస్తున్నట్లు తెలిపారు.ఈ జయంతి వేడుకలు సందర్భంగా ఐలమ్మ జీవితం, సేవలను స్మరించుకోవడంతో పాటు, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వారి ముని మనవరాలు శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం హర్షణీయమని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలు ఎదురుకోవటంలో ప్రశ్నించే గొంతుకగా చాకలి ఐలమ్మ మునిమనుమరాలు నియమించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఐలమ్మ నేటి తరాలకు ఆదర్శంగాను, మహిళలకు రోల్ మోడల్ గా నిలిచారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను పాటిస్తూ మనందరం ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రాంతంలో సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ వీరనారి అని, ఆమె చూపిన దిశలో నడుస్తూ సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ




## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

## చాకలి ఐలమ్మ సదా చిరస్మరణీయం

## జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ అర్బన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్: పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి లు అన్నారు. గురువారంబీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా , ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రజక కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతు తొలి భూ పోరాటం, తెలంగాణ రైతాంగ పోరాటం లో వీర వనిత గా గుర్తింపు పొందిన చాకలి ఐలమ్మ ప్రతీ ఒక్కరి కి స్ఫూర్తి దాయకమన్నారు.రజాకార్ల అరాచకాల కు ఎదురు తిరిగిన ఐలమ్మ ప్రతీ మహిళ కి ఆదర్శ ప్రాయమన్నారు. దొరగాడు ఇంతకంటే ఇంకా నన్ను ఏ విధంగా నష్ట పెట్టగలడు అన్న ఆమె మాటలో ఐలమ్మ పోరాట స్ఫూర్తి అర్ధమవుతుందని తెలిపారు. ఎంత కష్టం వచ్చిన కృంగి పోకుండా సవాల్ చేస్తూ ధైర్యం తో ముందుకు పోయిన ఆమె మన అందరికి స్ఫూర్తి దాయకమన్నారు.హైదరాబాద్ లోని కోఠి ఉమేన్స్ కాలేజ్ కి, మన జిల్లా మహిళ సమాఖ్య క చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు .1940 నుండి 1985 సంవత్సరం వరకు ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని తెలిపారు.పాలకుర్తి కి సంబంధించిన వ్యక్తి ని పెళ్లి చేసుకొని ఇక్కడి నుండీ ఎన్నో పోరాటాలు చేసి చరిత్ర లో మిగిలి పోయిన ఐలమ్మ జీవితం మనకు ఎంతో ఆదర్శ ప్రాయమన్నారు. జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ చాకలి ఐలమ్మ ను స్మరించుకోవాలని అన్నారు. భూ పోరాటం తో మొదలుకొని సాయుధ పోరాటం వరకు చాకలి ఐలమ్మ చేసిన కృషి మనకు ఆదర్శమన్నారు. తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత,




వీర వనిత చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను అన్నీ తరగతుల పాఠ్యంశం లో చేర్చాలన్నారు.చాకలి ఐలమ్మ సదా చిరస్మరణీయమన్నారు. ఆమె చేసిన పోరాటాల పైన విరివిగా ప్రచారం జరగాలన్నారు. భూమి తనదేనని పండించిన పంట తనదేనని అంటూ మాటల్ని తుటాలుగా మల్చి ఆనాటి దొర లతో పోరాడిన తెలంగాణ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, రజక కుల సంఘ నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు,వివిధ శాఖలకి చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## దొర గడిలను సవాల్ చేసిన పోరాటయోధులురాలు ఐలమ్మ

### మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి



కమలాపూర్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వ్యాప్తంగా చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మర్రిపల్లిగూడెం గ్రామ చాకలి ఐలమ్మ విగ్రహ దాత ఇంగే రాజు మాట్లాడుతూ.. చిట్యాల ఐలమ్మ 1940 – 1944 మధ్యకాలంలో విస్నూరులో దేశ్ముక్, రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టి కంటిమీద కునుకు లేకుండా చేసిందని కొనియాడారు. అగ్రకులాల స్త్రీలు తమను దొరసానులు అని పిలవాలనే సంస్కృతికి చిట్యాల ఐలమ్మ చరమగీతం పాడిందని అన్నారు. దొర గడీల గుండాలను మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతపట్టి తరిమి కొట్టిందన్నారు. ఐలమ్మ భూ పోరాటంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారని పేర్కొన్నారు. ఐలమ్మ భూ పోరాటం మొదలుకొని సాయుధ పోరాటం వరకు ఆమెతో కలిసి నడిచినవారు 4000 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. మహిళలు చిట్యాల ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి నిలబడాలని సూచించారు.

## ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇండ్లు...?

### మాట ఇచ్చాం మాట నిలబెట్టుకుంటాం...!



మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య్క: ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ప్రతి పేదలకు ఏదో రకంగా సహకారం జరిగిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు హామీల్లో భాగంగా అత్యంత విలువైనది ఇందిరమ్మ ఇళ్ల పథకం అని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు కమిటీల ద్వారా ఎలాంటి అన్యాయాలు జరగకుండా, పేదలకు లబ్ధి చేకూరే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా సంపూర్ణంగా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఏర్పాటుకు సంబంధించి ఒక్కటి రెండు రోజుల్లో విధివిధానాలు రూపొం దించాలని సూచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం అభినందనీయమన్నారు.

---

## మాజీ ఎస్ఎంసి చైర్మన్‌లకు తప్పని అప్పుల క్షోభ

### అప్పుల పాలు చేసిన మన ఊరు మనబడి

### మాజీ ఎస్ఎంసి చైర్మన్లు కిరణ్, దినేష్

నెల్లికుదురు సెప్టెంబర్ 26మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం తెచ్చిన మన ఊరు మనబడితో మాజీ ఎస్ఎంసి చైర్మన్లు అప్పుల క్షోభలో కురుకుపోయారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.గురువారం మండలం లోని మేతరాజుపల్లి గ్రామంలోనిప్రభుత్వ పాఠశాల గేటుకు తాళంవేసి మాజీ ఎస్ఎంసి చైర్మన్లు కోటగిరి కిరణ్,బాదావత్ దినేష్ లు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం తెచ్చిన మన ఊరు మన బడి కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల అభివృద్ధి పనులకుఅందిన కాడెల్లఅప్పు తెచ్చి బంగారంతాకట్టు పెట్టి అభివృద్ధి చేస్తే,పెండింగ్లో ఉన్న బిల్లులకారణంగాతెచ్చిన అప్పులకు



వడ్డీలు కట్టలేకమానసిక క్షోభకు గురై గేటుకు తాళం వేయవలసి వచ్చిందనివాపోయారు.గేటుకు తాళం వేయడం తప్పని తెలిసిన తప్పక చేయవలసి వచ్చిందని, ముఖ్యమంత్రి వర్యులు, మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు స్పందించిపెండింగ్ బిల్లులువిడుదల చేసే విధంగా సహకరించాలని కోరారు.

---

## ఇంట్లోకి దూరిన కోండచిలువ



డోర్నకల్ సెప్టెంబర్ 26: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో బుధవారం రాత్రి ఓ కోం డచిలువ హల్ చల్ సృష్టించింది. గ్రామానికి చెందిన వెంకట రమణ అనే వ్యక్తి ఇంట్లోకి చోరబడింది ఆ కోండ చిలువను చూసిన కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. స్థానిక యువకులు, ఇరుగుపొరుగు వారు వచ్చి కోండ చిలువను చంపేశారు.

## ఇనుగుర్తి సెక్టార్ లో 7వ జాతీయ పోషణ మహోత్సవాలు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇనుగుర్తి సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ దుర్గ ఆధ్వర్యంలో గురువారం 7వ జాతీయ పోషణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు తల్లులతో ఆహార ప్రదర్శన అనే కార్యక్రమాన్ని నిర్వచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శిరీష హాజరు అయ్యారు.కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,చిన్నపిల్లలకు అన్న ప్రాసన్న,బడి ఈడు పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ,మెడికల్ ఆఫీసర్ సురేష్,హెచ్ఓ బిక్షపతి,ఏఎన్ఎం అల్లిక, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

### నివాళులు అర్పించిన మేయర్, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు

హనుమకొండ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్: తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం గ్రేటర్ 31వ డివిజన్ పద్మాక్షి రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,



కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, ఎంపి, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అన్నారు. నాటి రజాకార్ల పాలనలో అణగారిని వర్గాల ప్రజలకు, రైతులకు తన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ ఉనికి పూచ్చుకొని ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు చాకలి ఐలమ్మ ను చిన్నచూపు చూసిన దాఖలాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాకలి ఐలమ్మ సేవలకు గౌరవంగా హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి



వాటి పేరు నామకరణం చేశామని, చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేత కు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా నియమించుకున్నామని తెలిపారు.నాడు దొరల గడిలలో గడ్డి మొలవాలనే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్రమిత భూములపై ఉన్న దొరల పెత్తనాన్ని హైడ్రా ద్వారా కూకటివేళ్లతో ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు.మహానగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరన్ని ప్రారంభించారు. దాతలకు ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం అందించండి



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుమార్ అధికారులకు సూచించారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో ఉన్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారు లు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతి ని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, కేసు నమోదైన వారంరోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని తెలిపారు. స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసుల పై సమీక్ష నిర్వహించాలని, దర్యాప్తులో ఉన్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజా వాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని,పోలీస్ అధికారుల పని తీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి ఉంటాయన్నారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉండాలని , బాలికలు, మహిళల మిస్సింగ్, అపహరణ కేసుల్లో ఆలసత్వం వహించ కుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో నమో దైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకునేం దుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనీఖీలు నిర్వహిం చాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కలిసి పని చే యాలని సూచించారు. ముఖ్యం గా రోడ్డు ప్రమాదాలు అధి కంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదా లకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకో వాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ము మ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ల తనీఖీలు చేపట్టాలని ఆదేశించారు. ట్రిపు ల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసు కొవడం జరిగిం దనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యు త్తరాలు జరపాలని తెలిపారు. సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు, సం జీవ్,సురేష్ కుమార్తోపాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య

### గర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహారం గురించి ఆరా
### అయినవోలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ (26): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జాతీయ పోషణ మాసంలో భాగంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు ,పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ పోషణ అభియాన్ మా సంలో భాగంగా ఇక్కడ కు రావడం జరిగిందని అన్నారు. మీ అందరికీ పిల్లలకు అందరికీ పౌష్టికాహారం పెడుతున్నారని మీరు ఏదైతే తీసుకుంటున్నారో కరెక్ట్ గా తీసుకుంటున్నారో లేదో అనే విషయం శాఖా పరంగా మాకు ఎప్పుడు సమాచారం ఇస్తుం టా రని మీరందరూ కూడా మంచి అవగాహన తో ఉండాలని, ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రదర్శన చూసి ప్రతి ఒక్కరూ మీకు ఏమైనా అనుమా నాలు ఉంటే టీచర్ను అడిగి తెలుసుకోవాలని కోరారు.పిల్ల లు ఉదయం 9 గంటల వచ్చి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండి వెళ్ళినప్పుడు ఆరోజు టీచర్ ఏం చెప్పా రనేది తెలిసేది కాదు కానీ ఇప్పుడు అభ్యసన పాఠ్యాంశాలు ఇవ్వడం జరిగిందని దాని ప్రకారం ఏ గంటకు ఏం చెప్పాలి, కథలు ఎప్పుడు చెప్పా లి, పాటలు ఎప్పుడు




నేర్పాలి అనేది సిలబస్ ప్రకారం నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఆ సిలబస్ లో ఏముంది అనేది తల్లులుగా మీరు తెలుసుకొని పిల్లలు ఏం నేర్చుకుంటున్నారనేది చూడాలనిఅలాగే క్లాసులు చెబుతున్నారా లేదా అనేది మీరు పరిశీలిస్తుండాలని సూచించారు. అలానే రెగ్యులర్గా పిల్లలు వచ్చి ఇక్కడ ఆహారం తీసుకొని నేర్చుకుని వెళ్లాలని కూడా మా ఉద్దేశం కాబట్టి మీరు కూడా సహకరించాలని అన్నారు. ఎప్పుడైనా ఏ సమస్య అయినా తలెత్తితే సూపర్వైజర్ల దృష్టికి తీసుకు రావాల్సిందిగా సూచించారు. అనంతరం ఆ కేంద్రంలో ఉన్న పిల్లలకు అక్షరాభ్యాసము, అన్నప్రాసన చేశారు. ఆ సముదాయములోనే ఉన్న హై స్కూల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యా ర్థులతో ముఖాముఖిగా మాట్లాడారు .మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తాసిల్దార్ , మరియు ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రేషనలైజేషన్ జి.ఓ.25 నిబంధనలను మార్చాలి

### పెండింగ్ లో ఉన్న డీ.ఏ లు, పి.ఆర్.సీ వెంటనే ప్రకటించాలి

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.గోవిందరావు డిమాండ్




గీసుగొండ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా, ఉపాధ్యాయుల సంఖ్యను కుదించే విధంగా ఉన్న అశాస్త్రీయమైన జి.ఓ. 25 ను అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ. గోవిందరావు వ్యతిరేకించారు. గురువారం గీసుగొండ మండలంలోని వివిధ పాఠశాలలను డిటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన గోవిందరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం అన్నారు.ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యా శాఖ రూపొందించిన నిబంధనలను కూడా అమలు చేయడకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించాలని కోరారు.నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారానైన బదిలీ అయిన ఎస్.జి.టి. ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని కోరారు.అదేవిధంగా దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న 4 డి.ఎ లను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి అమలు చేయాలని,ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పర్యవేక్షణాధికారి పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ గీసుగొండ మండల అధ్యక్షుడుసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా కౌన్సిలర్ టి.సూరయ్య, సీనియర్ కార్యకర్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాస వారోత్సవాలు





నెల్లికుదురు సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య): గర్భిణీ స్త్రీలు తీసుకునే ఆహారంకడుపులో ఉన్న బిడ్డకు కూడా అవసరమయ్యే విధంగా పోషకవిలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్స్ లునాగమణి మల్లేశ్వరిలు అన్నారు. గురువారంమండల కేంద్రంలోని రైతు వేదిక లోమునిగలవీడు సెక్టార్ వావిలాల సెక్టర్లుసూపర్వైజర్లు నాగమణి, మల్లిశ్వరిల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు చిన్నారులు బాలింతలు వారు తీసుకునే ఆహారంపై ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.సబ్ సెంటర్ డాక్టర్లు డాక్టర్ వెలుగు రమ్య,డాక్టర్ త్రివేణిపాల్గొనిఅవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు తీసుకునే పౌష్టికాహారం తల్లి బిడ్డవారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొనితీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల లోప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం పాలు గుడ్లుబాలామృతం వంటి పౌష్టికాహారం అందుబాటులో ఉంచుతున్నామనివాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసిఐటియు మండలకార్యదర్శిఇసంపల్లి సైదులు,అంగన్వాడీ టీచర్లు,వీరలక్ష్మి, వెంకటమ్మ,మహతి,జమాల్ బి,సరోజిని,హిమబిందు,ఊర్మిళ,ఆయాలుతదితరులు ఉన్నారు.



## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వర్ధన్నపేట సెప్టెంబర్26(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు తన యొక్క మార్కును చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు ...ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు మైస సురేష్ కుమార్, ఎద్దు సత్యనారాయణ, కౌన్సిలర్లు సుధీర్ ,రామకృష్ణ మహమ్మద్ అప్సర్ ,పోశాల వెంకన్న, మహమ్మద్అన్వర్ ,పులి శ్రీను, చిటూరి రాజు తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

### జేఏసీ కన్వీనర్ మోత్కూర్ కోటి



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ శాఖలో ఎన్నో ఏండ్లు గా పని చేస్తున్నటువంటి ఆర్టిజన్ కార్మికులు సమస్యలు ప్ర భుత్వానికి పట్టవా అని, ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా ఆర్జి జన్ కార్మికుల సమస్యలను పరిష్కరించి , డిమాండ్లను నెరవేర్చాలని జే ఏ సి కన్వీనర్ మోత్కూరి కోటి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేపిస్తూ గత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తానని 2017లో 23, 667 మంది కాంటాక్ట్ కార్మికులను మోసం చేసిందని,2024 సంవత్సరం వచ్చేసరికి కొంతమంది రిటైర్మెంట్ అయ్యారు, కొంతమంది ఆర్టిజన్ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.మిగిలిన 19,553 మంది ఆర్టిజన్ కార్మికులు మాత్రమే ఉద్యోగంలో పనిచేస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి పలుమార్లు మేనేజ్మెంట్ కి,ప్రభుత్వానికి ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని పలుమార్లు వినతి పత్రాలు అందజేశామని, ప్రభుత్వం గాని, మేనేజ్మెంట్ గాని ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నించడం లేదన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ అవుతున్నారని,20 సంవత్సరాల నుండి డిపార్ట్మెంట్ నమ్ముకొని పర్మినెంట్ ఉద్యోగులు చేసే వర్కుని ఆర్టిజన్ కార్మికుల చేస్తున్నామని తెలిపారు.అతి తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేకున్నా,రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకున్నా,రిటైర్మెంట్ అయిన కార్మికులు ఉట్టి చేతులతోనే ఇంటికి వెళుతుడడం వల్ల ఆర్టిజన్ కార్మికులను శ్రమ దోపిడి చేపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా డిపార్ట్మెంట్లో ఉన్న కాళీ పోస్టులలో ఆర్టిజన్ కార్మికులతోని కన్వర్షన్ చేస్తూ పూర్తిస్థాయి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆయన పేర్కొన్నారు.



# యువత ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

### ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్

చెన్నారావుపేట సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): నేటి యువత చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం భూస్వామ్య వ్యవస్థ పైన తిరుగుబాటు చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు. నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా విసునూరు దొర ప్రజల పై చేస్తున్న దాడుల పైన ఎదురు నిలబడిన వీర వనిత నిప్పు కనిక చిట్యాల ఐలమ్మ అని తెలంగాణ వీర వనిత ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. నేటి యువతరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని అన్యాయాలపై అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు దేవి, శిరీష, గీత, సృజన, కవిత, రాధిక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 27, 28న జోనల్ స్థాయి ఎస్ జిఎఫ్ఐ క్రీడలు

చెన్నారావుపేట సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 27, 28వ తేదీలలో జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జోనల్ స్థాయి ఎస్ జిఎఫ్ఐ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ జిఎఫ్ఐ క్రీడల అధ్యక్షులు, ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారిని సరళ, కార్యదర్శి బిక్షపతి లు తెలిపారు. చెన్నారావుపేట, నెక్కొండ మండలాలలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్స్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున బాల బాలికలు 14 సంవత్సరాల లోపు వారికి 27వ తేదీన శుక్రవారం, 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు 28వ తేదీన శనివారం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్స్ తో పాటు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని వారు కోరారు.

## చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి సమాచారం అందించకపోవడం దురదృష్టకరం

### టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



వర్దన్నపేట.సెప్టెంబర్26 (మేజర్ న్యూస్ సూర్య); భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జయంతిని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించి కనీసం సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరమని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు వర్ధన్నపేట నియోజకవర్గం లో బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చెమటను చిందిస్తే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది అన్నారు కానీ ఇప్పుడు ప్రముఖుల జయంతి, వర్ధంతి, పార్టీకి సంబంధించిన ముఖ్య కార్యక్రమాలకు సంస్థాగతంగా కష్టపడ్డ కార్యకర్తలకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సంఘటనలు వర్ధన్నపేటలో నియోజక వర్గంలో పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సరైన సమయం లో స్పందిస్తారని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు

# ప్లానింగ్ ప్రాసెస్‌పై కార్యదర్శులకు శిక్షణ

**వచ్చే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్‌కు సరిపడ పనులు సిద్ధం చేయాలి**

**గ్రామంలోని పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలి**

**ఇంచార్జి ఎంపిడిఓ కమలాకర్**



గీసుగొండ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు ప్లానింగ్ ప్రాసెస్ (పనుల గుర్తింపు మరియు ప్రణాళిక తయారీ 2025- 26 ఆర్థిక సంవత్సరం కొరకు) పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ కు సరిపడా పనులను గుర్తించి షెల్ఫ్ ఆఫ్ వరక్స్ ను 300% ఉండేలా చూసుకోవాలని ఎంపీడీఓ సూచించారు.టి.ఓ.టీ రాజు, ఈ.సి వర్ధన్నపేట, సురేష్ క్లస్టర్ టి.ఏ నందు అనుమతి గల (266 ) రకాల పనులపై వివరించారు, పి.పి.టి ల ద్వారా ప్లానింగ్ ప్రాసెస్ ప్రక్రియను వివరించారు.అక్టోబర్ 2న అన్ని గ్రామ పంచాయితీలలో ముందస్తు గ్రామ సభలు నిర్వహించి,ఆయా గ్రామాలలో పనులను గుర్తించి తుది గ్రామ సభలు నిర్వహించి పనులకు ఆమోదం తీసుకొని అంచనాలు రూపొదించాలని పేర్కొన్నారు. సిద్ధం చేసిన ప్రణాళికలను డి.ఆర్.డి.ఏ కార్యాలయానికి పంపాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో ఏ.ఈ పి.ఆర్ సుధాకర్, ఎపిఓ చంద్రకాంత్, ఈసి శ్రీలత, ఈసి రాజు (వర్ధన్నపేట (టి.ఓ. టి), క్లస్టర్ టీ.ఏ సురేష్ (టి.ఓ. టి) , టీ.ఏ లు సుష్మ, ఓంకార్,పంచాయితీ కార్యదర్శులు ,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## దేశ్ముఖ్,రజాకార్ల పై తిరగబడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ



ఇనుగుర్తి సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో పెద్ద బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బేతమల్ల చంద్రయ్య మాట్లాడుతూ అగ్రకులాల స్త్రీలు,దొరసానులు తమను కూడా దొరా అని బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిందని,ఈ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించు కోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టపూరం గ్రామానికి చెందిన చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ దొరల పెత్తనాన్ని ఎదిరించి,రజాకార్లను తరిమికొట్టి వీరవనితగా పేరు తెచ్చుకుంది.తొలి భూపోరాటానికి నాంది పలికి,దొరలపై విజయం సాధించింది.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,వివిధ గ్రామాల రజాక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి



కాటారం, సెప్టెంబర్ 26, మేజర్ సూర్య న్యూస్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం 125 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమని కొనియాడారు. రజక వృత్తిలోని పేద బడుగు బలహీన వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించా ల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఐలయ్య, శంకర్, మహేందర్, శ్రీను, రమేష్, రజనీకాంత్, సురేష్, లింగయ్య, రాజయ్య, పవన్, హరీష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి: రాజమల్ల సుకుమార్



మంగపేట, సెప్టెంబర్ 26, సూర్య(మేజర్ న్యూస్): రవాణా సౌకర్యం లేని ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా అక్కినేపల్లి మల్లారం, కత్తి గూడెం, దోమెడ, నిమ్మగూడెం, సంగంపల్లి, చింతకుంట, వాగోడ్డుగూడెం, కోమటిపల్లి తో పాటు తదితర గ్రామాల్లో బస్సు సౌకర్యం లేక అక్కడి ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు.



## బదిలీపై వెళ్తున్న డిసిసి ఉద్యోగి స్టాఫ్ అసిస్టెంట్ స్రవంతి సన్మానం

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని డిసిసి బ్యాంక్ లో ఐదు సంవత్సరాలు స్టాప్ అసిస్టెంట్ గా పని చేసి బదిలీ పై వెల్తున్న గందె స్రవంతిని గురువారం మణిదీప్ హౌసింగ్ సొసైటి సభ్యులు ఘనంగా సన్మానించారు. వృత్తి రీత్యా ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తంచి నేడు వరంగల్ సెంట్రల్ బ్యాంక్ కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా డిసిసి బ్యాంక్ సిబ్బంది, ములుగు ఖాతాదారులు మణిదీప్ గ్రూప్ సభ్యులు నేడు గందె స్రవంతి సేవలను కోనియాడారు. సన్మన కార్యక్రమాన్ని ఉంద్దేశాంచి మణిదీప్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్ మాట్లడుతూ ములుగు డిసిసి బ్యాంక్ అభివృద్ధికి కి స్రవంతి ఎంతో తోడ్పటు అందించారని, బ్యాంక్ వచ్చిన ఖాతాదారుల పట్ల ఎంతో మర్యాదగా నడుచుకునే వారిని ఈ సందర్భంగా అన్నారు. కాగా స్రవంతి సేవలను గుర్తించి మణిదీప్ సొసైటీ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. బదిలి పై వెళ్లిన వరంగల్ సెంట్రల్ బ్యాంక్ లో కూడా ఇక్కడి తరహాలో భాగా పనిచేసి పేరు గడించాలని భ్యాంక్ సిబ్బంది, మణిదీష్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ తిరుపతి, సరిత బాలకృష్ణ, కార్తీక్, మణిదీప్ సొసైటీ సభ్యులు గాదం దేవేందర్, ఇమ్మడి ఓదెలు, చెలుమల్ల రాజేందర్, చుంచు శ్రీనివాస్, సిద్ధ గోపాల్, పిఎసి ఎస్ సభ్యులు యాసం శంకరయ్య, ఓదెలు ప్రవీణ్ ,పాషా, హీరాలాల్ లు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఇన్చార్జి ఎంఈఓగా సరళ



చెన్నారావుపేట సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల ఇన్చార్జి ఎంఈఓ గా సరళను నియమించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. సరళ జల్లి జిల్లా పరిషత్ పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఈమెకు ఇన్చార్జి ఎంఈఓ బాధ్యతలను కూడా అప్పగించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లను తరిమి కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మర్రి మధుకర్, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి మడుప రాజు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎడ్ల కుమార్, ఎడ్ల మల్లయ్య వివిధ సంఘాల నాయకులు సిద్ధ సాయి, వంశీ ప్రసాద్, నవీన్, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన ఎస్సార్ స్కూల్ విద్యార్థులు

**కోకో కబడ్డీ వాలీబాల్ ఆటలలో విజేతలు**

**జిల్లా స్థాయికి ఎంపికైన ఎస్సార్ స్కూల్ విద్యార్థులు**



పరకాల సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన మండలంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది.బుధ వారం.గురువారం. రెండు రోజులు కోకో.కబడ్డీ.వాలీబాల్.క్రీడలు విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించారు.రెండు రోజులు క్రీడలు ఆడిన పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు గెలుపొంది ప్రతిభను చాటుకున్నారు. క్రీడలలో పరకాల ఎస్సార్ స్కూల్ విద్యార్థులు క్రీడలలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. అని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.పలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో క్రీడలలో పాల్గొని గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయికి వెళ్లడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు మరియు వారి వారి పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోపణలు అర్ధరహితం

## ప్రభుత్వంఎదైనా ప్రశ్నించేది ఏఐటీయూసీనే

## లాభాల వాటా ఏఐటీయూసీ పోరాట ఫలితమే

## ఉనికి కోసమే ఆరోపణలు చేస్తున్న ఇతర సంఘాలు

## అక్టోబర్ 7న కార్మికుల ఖాతాల్లోకి లాభాల వాట

## ఏఐటియుసి అధ్యక్ష,కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్




భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్: ఇతర సంఘాలు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ పై చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని, కార్మికుల పక్షాన ప్రభుత్వాలు ఏదైనా ప్రశ్నించేది ఏఐటీయూసీ మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమారులు అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే1 ఇంక్ లైన్ లో వాసిరెడ్డి సీతారామయ్య, కేటీకే పై ఇంక్లైన్ లో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీలు సదయ్య, దోర్నాల తిరుపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గేట్ మీటింగుల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి లాభాల వాటపై ఇతర సంఘాలు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ పై ఉనికి కోసమే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీలలో దేశంలో ఎక్కడలేని విధంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కేవెల్ మహేంద్ర అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి లాభాల వాటా ఇప్పించిన ఘనత కేవలం ఏఐటియుసి సంఘానికే దక్కుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం రాజకీయ జోక్యంతో పైరవులకే పరిమితమయ్యారని, ఎలాంటి స్ట్రక్చర్ మీటింగులు జరగకుండా పది సంవత్సరాలు కార్మికులకు చేసింది శూన్యమని ఆరోపించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం పోరాట ఫలితంగానే 32 శాతం ఉన్న లాభాల వాటాను 33 శాతం ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ లాభాల వాటాను వచ్చే నెల 7న దసరా ముందు నేరుగా కార్మికుల ఖాతాలలో లాభాల వాట జమ చేయబడతాయని అన్నారు. ప్రభుత్వం యాజమాన్యంతో మాట్లాడి పారదర్శకంగా లాభాల వాటాను పంచడం జరిగిందని వివరించారు. ప్రతి పోరాటంలో కార్మికులు ఏఐటీయూసీకి అండగా నిలవాలని సీతారామయ్య, రాజ్ కుమార్ లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేటికే వన్ ఇంక్లైన్ లో అసిస్టెంట్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి లు జి శ్రీనివాస్ గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, కేటీకే 5 ఇంక్లైన్ లో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా, రాజేందర్, నాగేందర్ బాబు కుమారస్వామి,బ్రాంచ్ నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు,షిఫ్ట్ ఇన్చార్జిలు సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిరు ధాన్యాల సంవత్సరం



చెన్నారావుపేట సెప్టెంబర్ 26(సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో చిరు ధాన్యాల సంవత్సరం-పోషక పక్షం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ పాల్గొని గర్భిణీలకు, పిల్లలకు, తల్లులకు చిరు ధాన్యాలు, పోషక విలువలు వాటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఖాదర్ పేట, గొల్లపల్లి, గొల్లభామ తండా, అడ్డ బాట తండా అంగన్వాడీ టీచర్లు జ్యోతి, కమల, సుగుణ, బాలింతలు, గర్భిణీలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.

## వరి కోల్ లో పోషకాహారం పై అవగాహన సదస్సు

## హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారాణి



పరకాల రూరల్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్: నడికుడ మండలం వరి కోల్ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ రోజారాణి ఆధ్వర్యంలో పోషకాహారం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం. ఈ సందర్భంగా రోజా రాణి సప్లమెంటరీ ఫీడింగ్ గురించి గర్భిణీలకు బాలింతలకు కిశోర బాలిక లకు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు.ఏఎన్ఎం సరోజ. ఆశ వర్కర్లు సునీత కోమల రమ సమ్మక్క.అంగన్వాడీ టీచర్స్.పూలరాణి. రజిత సుమలత రజిత తదితరులు పాల్గొన్నారు.



## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### మండల వ్యవసాయాధికారి గుంటక నరసింహారావు

కురవి సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు పురుగు మందులను, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి గుంటక నరసింహారావు ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రములోని పలు ఫర్టిలైజర్ షాపులను నరసింహారావు తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారానే ఎరువులను విక్రయించాలని,స్టాక్ వివరాలను ఎం ఆర్ పి ధరలతో కూడిన నోటీస్ బోర్డునుఏర్పాటుచేయాలన్నారు.డీలర్స్ తమ విక్రయ లైసెన్స్ లను షాప్ నందు ప్రదర్శించాలని ఆయన అన్నారు.రైతులకు అమ్మజూపిన ఎరువు, పురుగు మందులకు రశీదు ఇవ్వాలని ఆయన అన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి కి ఘన నివాళులు అర్పించిన టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య): గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని హాల్లో వారికి టి ఎన్ జి వో జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక తెలంగాణ వీర వనిత అని కొనియాడారు నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె త్యాగాలను పోరాట స్ఫూర్తిని స్మరించుదాం నాటి కాలంలోనే తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది సబండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అర్పిస్తాను అని కొనియాడారు.

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ

### తహశీల్దార్ నాగరాజు

నర్సింహులపేట, సెప్టెంబర్26 సూర్య మేజర్ న్యూస్. పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ తహ శీల్దార్ చప్పిడి నాగరాజు .గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మం డల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ బహుజన ఆత్మగౌరవానికి ఐలమ్మ ప్రతీక అని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని తెలి పారు.భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని చాటాయని అని వెల్లడిం చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సంజీవ,ఆర్ఐ అఖిల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

### మేయర్ గుండు సుధారాణి,
### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
### కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే
### క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్: పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరి రక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు తెలిపారు. స్వచ్ఛతా హి సేవా-2024' కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో పారిశుధ్య సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లకు బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే, మేయర్ లకు వైద్య పరిక్షలు చేశారు. ఎమ్మెల్యే, మేయర్ కమీషనర్ ల చేతుల మీదుగాపారిశుధ్య సిబ్బందికి, హెల్త్ కార్డ్ లు, హెల్త్, పిపిఈ కిట్ లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరు ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళ కార్మికులు ఉన్నారని, హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, సిబ్బంది ఆరోగ్య పరి రక్షణ లో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కుడా ఆరోగ్యం గా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందని ఈ సందర్భం గా ఎమ్మెల్యే అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూకార్పొరేషన్ లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బంది కి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శానిటేషన్ సిబ్బంది కి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతున్నదని, క్షేత్ర స్థాయి లో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం అని తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ శానిటేషన్ విభాగం లో మహిళ కార్మికులదే సింహభాగం అని,వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయాగ్నోసిస్ తోపాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సి హెచ్ ఓ రమేష్, టిపిఓ రాజేష్ గౌడ్, డిఎఫ్ఓ శంకర్ లింగం, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ప్రతిమ ఆసుపత్రి డైరెక్టర్లు డా.అవినాష్ తిప్పని, డా.రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజిస్ట్ డా.సుచిత్ర తిప్పని, హేడ్ నెక్ సర్జరీ ఆంకాలజిస్ట్ డా.అభినవ్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళా చైతన్యానికి ప్రతీకగా వీరనారి ఐలమ్మ

### ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో గురువారం ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ ఆధ్వర్యంలో ఆ వీరనారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచారని వీరనారి ఐలమ్మ పేరును కోఠీలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఎంతో గౌరవాన్ని ఇచ్చారన్నారు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు సాగేలా ఎల్లవేళలా ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంట రజిత ముదిరాజ్, దారోజ్ మాధవి మాల, సంద స్వాతి, ఉమా, సుజాత సుశీలమ్మ పాల్గొన్నారు

## నేటి తరానికి చాకలి ఐలమ్మ సేవలు స్ఫూర్తిదాయకం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 26 ,మేజర్ న్యూస్: తెలంగాణ వీరనారి , భూమి కోసం భుక్తికోసం, రజాకార్ల పై రైతంగా సాయుధ పోరాటాలు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచినా దీరవనీత చాకలి ఐలమ్మ అని ₹వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్లు సత్య శారద, ప్రవీణ్య గార్లతో కలిసి పూలమాల వేసి నివాళీలు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రజాకార్ల పాలనలో అణగారిని వర్గాల ప్రజలకు, రైతులకు తన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు చాకలి ఐలమ్మ ను చిన్నచూపు చూసిన దాఖలాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాకలి ఐలమ్మ సేవలకు గౌరవంగా హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పేరు నామకరణం చేశామని, చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేత గారికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా నియమించుకున్నామని తెలిపారు. నాడు దొరల గడిలలో గడ్డి మొలవాలనే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్రమిత భూములపై ఉన్న దొరల పెత్తనాన్ని హైడ్రా ద్వారా కూకటివేళ్లతో ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు. మహానగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాతలకు ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేరెంట్స్ కమిటీ మీటింగ్ పెట్టకుంటే గురుకుల పాఠశాల ముందు ఆందోళన నిర్వహిస్తాం

### విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్..
### రహస్య తనిఖీల వెనక అంతర్యం ఏమిటి...?

కేసముద్రం,సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలలోని విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యల పై విద్యార్థుల తల్లిదండ్రులు సోషల్ మీడియా వేదికగా గిరిజన గురుకుల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కరించవలసినటువంటి అధికారులు అవేమీ పట్టించుకోకుండా తిరిగి విద్యార్థినిల తల్లిదండ్రులపైనే ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్ సీ హరిసింగ్ ను కలిసేందుకు మహబూబా బాద్ ఆర్ సీ కార్యాలయానికి విద్యార్థినిల తల్లిదండ్రులు తరలి వెళ్లారు. కార్యాలయంలో ఆర్ సీ లేకపోవడంతో వారితో చరవాణిలో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు రమేష్ తెలిపారు.గురుకుల పాఠశాలకు వచ్చి తనిఖీ చేసిన సమయంలో ఉపాధ్యాయినీలను పక్కన పెట్టుకొని విద్యార్థినిలతో మాట్లాడితే సమస్యలు తెలుస్తాయా..? విద్యార్థిని లతోని వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవాలని సదరు అధికారులకు తెలియదా అని విద్యార్థుల తల్లిదండ్రులు,బొట్టు రమేష్ మండిపడ్డారు.గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థుల బాగోగులను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని వారు ఆరోపించారు .విద్యార్థులకు సరిపడా వర్కర్లు లేరని, ఉపాధ్యాయినీలు సమయపాలన పాటించడం లేదని, విద్యార్థినిలకు సక్రమంగా విద్యాబోధన చేయడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గురుకులంలో విద్యార్థిని లతో కలిసి కుక్కలు స్వైర విహారం చేస్తుంటే అవి కంటికి కనిపించడం లేదా..? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్లను ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ అవేమీ ఏర్పాటు చేయకుండా నలుగురు, ఐదుగురుతో కలిసి విద్యార్థులకు వంటలు చేయిస్తుంటే అవి కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు.టెండర్ వచ్చినప్పుడు మాత్రమే



రూల్స్ కనిపిస్తాయని, తదుపరి రూల్స్ కనబడవా అని వారు ప్రశ్నించారు. గత రెండు మూడు నెలల నుండి జీసీసీ సరుకులు రాక విద్యార్థినిలు అర్ధాకలతో ఉంటుంటే ఇవన్నీ అధికారులకు కనిపించడం లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గురుకులంలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకుపోతుంటే వారిని పట్టించుకోకపోవడం వలన సోషల్ మీడియా వేదికగా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని, ఉన్నతాధి కారులకు తెలియజేయడం మా తప్పా అని వారు ప్రశ్నించారు.గురుకుల ఉన్నతాధికా రులు మొదటగా గురుకులంలో చదివే విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని,వారు ఆరోగ్యంగా ఉండాలని, తదుపరియే వారికి విద్య అని చెప్తుంటే వీరు మాత్రం అవన్నీ గాలికి వదిలేసి వారి స్వప్రయోజనాలను మాత్రమే చూసుకుంటు న్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మూడు నాలుగు రోజుల్లో పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించకుంటే గిరిజన గురుకులాల కార్యదర్శిని కలిసి తమ సమస్యలను విన్నవిస్తామని,ఆధారాలతో సమర్పిస్తామని వారు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### ఎక్కువ కాలం నీరు నిల్వ ఉంచకూడదు

### వైద్య సిబ్బందితో కలిసి జిల్లా

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఇంటింటి సర్వే

గోవిందరావుపేట, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య): సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మండలంలోని పసరా గ్రామంలో గురువారం స్థానిక వైద్యాధికారి సుహాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు





చేయగా ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరిశీలించారు. ఈ శిబిరంలో 52 మంది పేషెంట్లను పరీక్షించగా వీరిలో ఐదుగురు జ్వరాలతో బాధపడుతున్నట్టు నమోదు కాగా వారికి మలేరియా, డెంగ్యూ, ఆర్డిటి పరీక్షల నిర్వహించడం జరిగింది. అనంతరం అభ్యుదయ కాలనీలో గల వీధులలో వైద్య సిబ్బందితో కలిసి అప్పయ్య ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు నిలువ నీటి వల్ల ఎలాంటి ముప్పు పొంచి ఉంటుందో, నిలువ పాత్రలో లార్వా వల్ల దోమల వ్యాప్తి ఎలా అవుతుందో ప్రజలకు వివరించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ స్థానిక అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లలను సైతం పరీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుహాన, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఏఎన్ఎం సంపూర్ణ ఆశలు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కేసముద్రం,సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ కు చెందిన పుచ్చకాయల సంపత్ రెడ్డి (33) అనే వ్యక్తి గురువారం ఉదయం త్రాగిన మైకంలో ఆర్ఓబి సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాల య్యాయి.మృతుడు సంపత్ రెడ్డిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. మృతుని తండ్రి రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



గణపురం సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను గురువారం మైలారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మైలారం గ్రామంలోని పెద్దలు పుర ప్రముఖులు గ్రామస్తులు యూత్ నాయకులు హాజరై చాకలి ఐలమ్మ పోరాటాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ సర్పంచ్ విజయ సమ్మయ్య. కాంగ్రెస్ నాయకులు దౌడు రమేష్. మైలారం గ్రామం రజక సంఘం అధ్యక్షులు గోపరాజు భద్రయ్య ప్రధాన కార్యదర్శి గోపరాజు కుమార్ స్వామి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు నగదు నిత్యావసర వస్తువుల అందచేత

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు

ఏటూరునాగారం, సెప్టెంబర్26( మేజర్ న్యూస్ సూర్య ) : బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఆదేశం మేరకు వారు అందించిన ఆర్థిక సహాయాన్ని గోగుపల్లి గ్రామంలో కీ,శే,యాలంరాంబాబు కుటుంబ సభ్యులైన తల్లి మరియు భార్యా పిల్లలకు 21,000/- రూపాయల నగదు ,ఒక క్వింటా బియ్యాన్ని ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కాకులమర్రి ప్రదీప్ రావు కలిసి కొండాయి గ్రామానికి చెందిన ఆట్టం నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతని భార్య ఆట్టం సీతకు నగదు నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు.గడదాసు సునీల్ కుమార్ తాడూరి రఘు,దన్నపునేని. కిరణ్,కాకులమర్రి భాస్కర్ బాబు, కుమ్మరి.చంద్రబాబు, శివాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగుల మహేష్, వావిలాల ముత్తయ్య,జాడిబోజారావు,కాళ్ళ.రామకృష్ణ,షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాదరి. రాంబాబు,ఖలీల్,ముస్తఫా, రాజు యాదవ్,బాసాని శేఖర్,నాగ సాగర్, దడిగల లక్ష్మణ్, వావిలాల,కిషోర్,పెంచికల.లక్ష్మినారాయణ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనుకుల సదన్న, రావుల.జగన్,రావుల.సుమన్,ఈసం.సారయ్య, దొడ్డి.హరీష్, మిట్టకంటి .సమిరెడ్డి, తమ్మల .రాంరెడ్డి,కనుకుల.వెంకన్న,గుడుకుంట్ల.భీమయ్య,ఏనుగుల.ఐలయ్య,మాదరి.అశోక్,బత్తుల.సమన్ ,ఏనుగు. రమేష్ దొడ్డి నరేష్ బీరెడ్డి నర్సింహా రెడ్డి దాసరి రాజు, ఆడెపు.వెంకటేష్,దాసరి.రాజు,అడెపు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పోరాట యోధురాలు ఐలమ్మ

### మండల కేంద్రం లో ఘనంగా నివాళులు



శాయంపేట, సెప్టెంబర్ 26,(సూర్య న్యూస్ ) :తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత, పోరాట యోధురాలు చాకలి(చిట్యాల) ఐలమ్మ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చి రెడ్డి అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన అత్మ గౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని. అవినీతి అన్యాయంపై పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మారపెల్లి వరదరాజు,రాజేందర్, బాసాని మార్కండేయ, రవి, చిరంజీవి, రాజయ్య, భిక్షపతి, వెంకటరమణ, వీరన్న, తిరుపతి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

### ఎంపిడిఓ వివేక్ రామ్, ఎంపీఓ అఫ్సర్ పాషా



దంతాలపల్లి,సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్,ఎంపీఓ అప్సర్ పాషా,పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ ప్రజాప్రతినిధుల ధర్నా

### ఎంపీడీవో నల్ల శ్రీవాణికి వినతి పత్రం అందజేత

చెన్నారావుపేట సెప్టెంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఎస్ఎంసి చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో నల్ల శ్రీవాణికి అందించారు. రాజ్యాంగం 73, 74 ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలు గ్రామాలలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడి 5 సంవత్సరాల పరిపాలన కూడా పూర్తయిందన్నారు. గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను అప్పులు చేసి మరీ పూర్తి చేశామని ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మరికొందరి కుటుంబాలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే




గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను విడుదల చేయాలని కోరారు. దీంతో ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను, ఎంబి రికార్డులను గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా పై అధికారులకు పంపించామని వెంటనే నిధులు విడుదలయ్యాక చెల్లింపులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, మాజీ సర్పంచులు అనుముల కుమారస్వామి, బోడ సమ్మునాయక్, బానోతు రమేష్, మాజీ ఎంపిటిసిలు ధారావత్ శ్రీనివాస్, పసునూటి రమేష్, కడారి సాయిలు, అంగోతు వీరాసింగ్, పిండి బిక్షపతి, బానోతు గణేష్, భాదావత్ వీరన్న నాయక్, గుగులోతు లాలు, వెల్దె సారంగం, అంద్ర బాలజోజి, బోడ బద్దునాయక్, పరకాల రాజన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ కార్యాలయంలొ ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంకుశ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):వీరనారి తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ గారి 128వ జయంతి సందర్భంగా గురువారం మానుకోట భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేడు తెలంగాణ ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని భూమికోసం భుక్తి కోసం ఏట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాట త్యాగమే నేటి మన సాధించుకున్న తెలంగాణ అలాంటి వీరనారికి ఘనమైన నివాళులర్పిస్తూ చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు సాగేలా ఎల్లవేళలా ముందుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు చుక్కల నరేష్, సంపంగి జంపయ్య, తరంజిత్ రెడ్డి, ఉప్పలయ్య గౌడ్, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, యాదమ్మ పాల్గొన్నారు.



## నేడు బాబా జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ

ఏటూరునాగారం, సెప్టెంబర్26( మేజర్ న్యూస్ సూర్య ) :ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం లో బాబా జయంతి సందర్భంగా ఆలయం లో శుక్రవారం ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ బాను ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం,పంచామృత అభిషేకాలు, అర్చనలు పలు రకాల పూజా కార్యక్రమాలు,తీర్థ ప్రసాదాల అనంతరం కలాకండ్ తో బాబా గూర్చి ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కటింగ్ ఉంటుంది అని, ఇదే కాకుండా మధ్యాహ్నం హారతి తర్వాత అన్నప్రసాద వితరణ వుంటాయని ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కమిటీ సభ్యులు విలేకరులకు ఒక ప్రకటన లో తెలిపారు .ఈ సందర్భంగా పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ .గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బాబా దివ్య ఆశీస్సులు పొంది,అన్న ప్రసాద కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరారు.

## కేటీఆర్ సేన గణపురం మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్



గణపురం సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:కేటిఆర్ సేన గణపురం మండల అధ్యక్షులుగా కర్రే ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాలతో జిల్లా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అధ్వర్యంలో నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు అధ్యక్షన గణపురం మండల అధ్యక్షులు గా కర్రె ప్రవీణ్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కేటిఆర్ సేన సొషల్ మీడియా నియొజకవర్గ అధ్యక్షులు జన్నె శ్రీకాంత్ ,సురెష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



ఏటూరునాగారం, సెప్టెంబర్26( మేజర్ న్యూస్ సూర్య ): భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు, మండల కేంద్రంలోని రజక వాడలో రజకులంతా ఏకమై గురువారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కొబ్బరికాయలు కొట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం చేత కొడవలి పట్టి కొంగు నడుము చుట్టి దొరల గుండెల్లో గుబులు పుట్టించి వీర వనిత చిట్యాల ఐలమ్మ చేసిన సాయుధ పోరాటాన్ని స్మరించుకున్నారు.అనంతరం మిఠాయిలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతాల ఎల్లయ్య, పర్వతాల కుమారస్వామి, పర్వతాల అశోక్, పర్వతాల రమేష్, కుదురుపాక రాజేశ్, కుదురుపాక ప్రవీణ్,పర్వతాల రాజ్ కుమార్,వడ్డేపల్లి హరీష్, కుమ్మరికుంట్ల సతీష్, పర్వతాల బిక్షపతి, పర్వతాల నర్సింహులు, పర్వతాల ఎల్లయ్య, మడిగెల నరేష్,పర్వతాల విష్ణు, పర్వతాల మిధ్వన్ సాయి, పర్వతాల సంతోష్, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు,పర్వతాల చిన్న రాంబాబు, పర్వతాల పెద్దోడు,కుదురుపాక గిరిబాబు,పర్వతాల తేజ, పర్వతాల రవి, గాదె వెంకటేశ్వర్లు లక్ష్మి, ఉషారాణి, మమతా ,ధనలక్ష్మి ,సుష్మిత,దివ్య, కొమురమ్మ, ప్రమీల, జానకి,రోజా,పద్మ,సరితా, మాధవి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

### కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ సెప్టెంబర్26 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో నవోదయ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోపిడీ దారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీర వనిత అని, చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి, తెలంగాణ ధీరత్వానికి ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో ధర్మారం గ్రామ పెద్దలు,వివిధ కుల సంఘాల పెద్దలు,నవోదయ రజక సంఘం సభ్యులు, రజక సోదర సోదరీమణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



పరకాల రూరల్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్:భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా గురువారం నడికూడ రజక సంఘా ఆధ్వర్యంలో రజక సంఘం కమ్యూనిటీ హాల్ నందు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించడం జరిగింది. పలువురు రజక సంఘం నాయకులు గ్రామ పెద్దలు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ దురిశెట్టి చంద్రమౌళి (చందు)రజక సంఘా గ్రామ అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య.ఉపాధ్యక్షుల గొల్లపెల్లి మహేందర్, కోశాధికారి పోచనపల్లి వెంకటేష్.గౌరవ అధ్యక్షులు వైనాల సారయ్య,ఉప్పుల సాయిలు, నాయకులు కుడ్ల మహలాల్ రావు, గోనెల శరత్,తల్లా నవీన్, రజక సంఘా నాయకులు రవి,చంద్రమౌళి,సంపత్,సంతోష్, కుమారస్వామి, ఐలయ్య, వీరస్వామి.,సంపత్,శ్రీకాంత్, శ్రీనివాస్ లక్ష్మి,కిరణ్ ,సంతోష్ ,చంద్రశేఖర్, రజక సంఘా నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 27న నిర్వహించే చెరువు హైదరాబాద్ విద్యార్థికి మహాగర్జన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్నట స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని , ఫీజు రీయింబర్స్మెంట్ రాక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులపై వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు కట్టలేని విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేసి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది దాంతోపాటు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఆటంకంగా మారిందని అన్నారు. కేజీబీవీ హాస్టల్స్ పేరుకే అప్డేట్ చేశామని చెప్తున్నారని ఆరోపించారు. రెగ్యులర్ ఎంఈఓ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టు, టీచింగ్ లాంటిచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారగానికి సంబంధించి అనేక మైనటువంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు తక్షణమే సమస్యలు పరిష్కరించేలాగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నేడు నిర్వహించబోయే చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్ ,జిల్లా కమిటీ సభ్యులు సూర్య ,కాలేజీ కమిటీ సభ్యుడు మహేష్ ,నవీన్, ఆది, తదితరులు పాల్గొన్నారు.